సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

శనివారం 3-8-2024

సంపుటి: 20 సంచిక: 112
పేజీలు: 4 వెల: రూ.1

అడ్మిషన్లు జరుగుచున్నవి
రవాణా సదుపాయం కలదు
డాక్టర్ దండి సూర్యనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి
శ్రీ శ్రద్ధ ప్లే స్కూల్
Right Place for Right Education
శ్రీ శ్రద్ధ ప్లేస్కూల్ A/C
(LKG to 5th Class)
కామేశ్వరి కళ్యాణమండపం దగ్గర, నందల జంక్షన్, నక్కవీధి, కలెక్టర్ బంగ్లా రోడ్డు, శ్రీకాకుళం, 99893 03703

TET - సైకాలజీ, తెలుగు ఇంగ్లీష్
DSC - SGT, SA - సోషల్, తెలుగు, బయాలజీ
సోషల్ మెథడ్స్- ఉపేంద్రనాయుడు సార్ - జూలై 7th
సైకాలజీ, ట్రైమెథడ్స్, PIE- సైదులు సార్ - జూలై 12,13,14
రైల్వే(RRB)/SSC/కానిస్టేబుల్స్/SI/BANK RPF AP
స్పెషల్ బ్యాచ్: అర్థమెటిక్, రీజనింగ్, ప్యూర్ మేథ్స్ 'చలం' రవి, M.వేణుగోపాల్, మల్లిక్, Ch.శంకర్, కృష్ణమూర్తి, Sirsచే
9AM - 7PM సెమినార్, 10 రోజులు ఫ్రీ డెమో క్లాసులు
SOLVE ACADEMY
పౌర గ్రంథాలయం, వైజాగ్-16 | RTC కాంప్లెక్స్, శ్రీకాకుళం
7569089825, 8688172010

లేడీ రిసెప్షనిస్ట్ కావలెను
కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసివుండి, కనీసం ఇంటర్ విద్యార్హత కలిగిన లేడీ రిసెప్షనిస్టు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
- వివరాలకు సంప్రదించండి -
సాయిప్రియ ట్రావెల్స్,
944 000 1447, 83411 63666




## 'విశ్వ' దోపిడీకి మళ్లీ

# గేట్లు ఎత్తేశారు!

- సోమవారం నుంచీ వసూళ్లదందాకు సర్కారు అనుమతి
- విషయం తెలిసి బెంబేలెత్తుతున్న క్వారీలు, క్రషర్ల నిర్వాహకులు
- జిల్లావ్యాప్తంగా వేలసంఖ్యలో విశ్వసముద్ర బాధితులు
- వారి మొర విని నెలక్రితమే అడ్డుకట్ట వేసిన అచ్చెన్నాయుడు
- గడువు ఉందన్న కారణంతో వసూళ్లకు సాక్షాత్తు చంద్రబాబే ఓకే

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జిల్లాలో మైన్స్ నిర్వహిస్తున్న వ్యాపారులకు, వాటికి అనుబంధంగా పని చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు పెద్ద ఊరట లభించింది. టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు ప్రమాణస్వీకారం చేయకముందే జిల్లాలో టెంపరితనంతో సీనరేజ్ వసూలు చేస్తున్న విశ్వసముద్ర సంస్థ కార్యకలాపాలను ఉన్నఫళంగా ఆపేయాలని ఆదేశించడంతో ఆ సంస్థ వసూళ్లపర్వం ఆగిపోయింది. కానీ ఈ ఊరట నెల రోజులు మాత్రమేనని తేలిపోయింది. సోమవారం నుంచి విశ్వసముద్ర మళ్లీ సీనరేజ్ వసూళ్లకు రోడ్డెక్కుతున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ విషయం తెలియడంతో జిల్లాలో మళ్లీ వ్యాపారస్తుల గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.**

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఇటీవలి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులకు వచ్చిన మెజార్టీలో పదివేలకు తక్కువ కాకుండా ప్రతి నియోజకవర్గంలో విశ్వసముద్ర బాధితులే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఈ విషయాన్ని పెద్దలకు చెప్పడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు చొరవ చూపించలేదు. మూలపేట పోర్టు పనులు కూడా విశ్వసముద్ర సంస్థకే అప్పగించడంతో అప్పటి టెక్కలి ఇన్‌ఛార్జి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనుతో ఈ సంస్థ ప్రతినిధులు, మరీ ముఖ్యంగా జిల్లాలో విశ్వసముద్ర కార్యకలాపాలు పర్యవేక్షించిన - మిగతా 4లో

**చెట్లు ఉన్నచోట వాతావరణ స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా ఉంటుందంటారు. అందుకే మొక్కల పెంపకాన్ని ప్రభుత్వాలు విరివిగా చేపడుతున్నాయి. ప్రోత్సహిస్తున్నాయి. కానీ అన్ని చెట్లూ ఆరోగ్యకరమైనవి కావన్న విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం చెప్పిందంటే.. చేసేయాలంతే.. అన్న యావలో జీవమనుగడ ప్రమాదకారులైన కొన్ని రకాల మొక్కలను ఇబ్బడిముబ్బడిగా నాటించేసి చేతులు దులిపేసుకుంటున్నారు. ఆ కోవలోకి వచ్చే చెట్లలో ఒక రకమై కోనోకార్పస్. ఈ పేరు చెబితే మీకు అర్థం కాకపోవచ్చు. ఒక్కసారి శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్లులోకి వెళ్లండి.. ఆ రోడ్డులో డివైడర్ మధ్యలో ఏపుగా పెరిగి నిలువెత్తుగా చెట్ల బారులు కనిపిస్తాయి. అవే కోనోకార్పస్ చెట్లు. నాటిన స్వల్పకాలంలోనే ఏపుగా పెరిగే ఈ చెట్ల వల్ల నీడ, పరిశుద్ధమైన గాలి లభిస్తాయని భావించడం సహజం. కానీ ప్రజలకు ఇవి పంచేవి అవి కావని.. తీవ్ర అనారోగ్య సమస్యలు పెంచుతాయని తెలిస్తే మనమే కత్తి తీసుకెళ్లి ఆ చెట్లను ఉన్న పళంగా నరికేయాలనిపిస్తుందనడం అతిశయోక్తి కాదు. అటువంటి ప్రమాదకర చెట్లను మున్సిపల్ అధికారులు మన మధ్య నాటించి ప్రజారోగ్యానికి మరింత చేటు చేసినవారవుతున్నారు.**





## సిక్కోలుపై

# విషం కక్కుతున్నాయ్!

- నగర ప్రజల్లో పెరుగుతున్న శ్వాసకోస సమస్యలు
- అనారోగ్యం పంచుతున్న కోనోకార్పస్ వృక్షాలు
- పాలకొండ రోడ్డు పొడవునా వాటినే నాటిన అధికారులు
- కేంద్రం నిషేధించినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

(డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి)

ఈమధ్య కాలంలో ఎవరిని కదిలించినా జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడుతున్నట్లు చెబుతుంటారు. ఇవే సమస్యలు నగరంలో వైద్యులకు గిరాకీ పెంచి ప్రజల ఆరోగ్యానికి, జేబులకు చిల్లు పెడుతున్నాయి. ఈ దుస్థితికి కారణం కరోనా ప్రభావమేనని అందరూ అనుకోవడం సహజం. కానీ అది వాస్తవం కాదు. మన మధ్యనే నిటారుగా నిలబడి.. విలాసంగా ఊగుతూ.. పరిశుభ్రమైన గాలి అందిస్తున్నామన్నట్లు ఫోజులు కొట్టే కోనాకార్పస్ చెట్లే మన - మిగతా 3లో

KILLER
SALE
END OF SEASON
FLAT
50% OFF
ON PURCHASE OF 2
BUY 1 GET 30%
*ON SELECTED MERCHANDISE
*T&C APPLY
PALAKONDA ROAD, SRIKAKULAM

శ్రీ ముత్యాలమ్మ ఆశీస్సులతో...
హోటల్ గజపతి
స్పెషల్ దోశెలు
★ మేగీ దోశె
★ పిజ్జా దోశె
★ పాలక్ దోశె
★ పన్నీరు దోశె
★ మష్రూమ్ దోశె
★ ఘీ కారం దోశె
★ కారంపల్లి దోశె
★ స్వీట్ కార్న్ దోశె
★ చీజ్ ఆన్ పన్నీర్ దోశె
★ మంచూరియన్ దోశె
9581511345
9701711345
ఇప్పుడు ప్రశాంతమైన ఎ.సి. వాతావరణంలో మరింత సౌకర్యవంతంగా ఎటువంటి అధనపు చార్జీలు లేకుండా ప్రత్యేకంగా సర్వీసు అందిస్తున్నాం. విచ్చేయండి...



**చూపులతో పుట్టి.. మాటలతో మొదలయ్యేది కాదు స్నేహం..**
**మనసులో పుట్టి.. మట్టిలో కలిసేంతవరకు తోడుండేదే అసలైన స్నేహం.**

ఎందరో కవులు.. ఇంకెందరో స్నేహితులు.. స్నేహబంధాన్ని, అందులోని మాధుర్యాన్ని ఎన్నో రకాలుగా నిర్వహించి ఉండవచ్చు. అయితే స్నేహం ఏ నిర్వచనానికి అందనంత గొప్పది. ఏ బంధానికీ సాటిరానంత ఉన్నతమైనది. అన్నదమ్ములు, అక్కచెలెళ్లు, తండ్రీకొడుకులు, భార్యాభర్తలు.. ఇలా ఎన్నో బంధాలు మన సమాజంలో ఉన్నా అవేవీ స్నేహబంధాన్ని మించినవి కావు. చిన్నపాటి స్పర్థలు, విభేదాలతోనే కుటుంబ బంధాలు విచ్ఛిన్నమైపోతుంటాయి. కానీ నిజమైన స్నేహాతులను ఇవేవీ విడదీయలేవు. అందుకే స్నేహబంధం అనిర్వచనీయమైనదంటారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతమైనది. ఊళ్లు, జిల్లా, దేశాలు.. చివరికి ఖండాంతరాలకు విశ్వవ్యాప్తంగా పరిఢవిల్లుతోంది. అందుకే స్నేహం ఎల్లలు ఎరుగనిదంటారు. ఇదే కోవలో కులమతాలకు అతీతంగా, రాష్ట్రంలోని భిన్నప్రాంతాలకు చెందిన ఆ ముగ్గురు ముప్పై ఏళ్లుగా స్నేహమాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. కష్టాలు సుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ స్నేహత్రయం మధ్య అల్లుకున్న అనుబంధమే ఈ కథనం.

## ఆ త్రయం...

# మూడు పదుల స్నేహమంత్రం!

**-స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

- -ప్రాంతాలు, మతాలు వేరైనా వారిని కలిపింది స్నేహం
- -మూడు దశాబ్దాలుగా పెనవేసుకున్న అనిర్వచనీయ బంధం
- -ఇప్పటికీ ఒకేమాట.. ఒకే బాట.. ఒకే సేవ
- -మిత్రత్వానికి ప్రతిరూపాలుగా ఎంపి కలిశెట్టి, సుభానీ, శ్యాంప్రసాద్

(డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి)

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదవులమ్మ చెట్టు నీడలో.. అంటూ స్నేహబంధం గురించి వర్ణించాడో సినీకవి. ఆ పాటలో పేర్కొన్నట్లు వారు ఎక్కడో పుట్టి.. ఇంకెక్కడో పెరిగినా.. చదువులమ్మ చెట్టు(స్కూల్) నీడలో కలవలేదు. వేర్వేరు కారణాలతో ఒకే ప్రాంతానికి వచ్చిన వీరు యాదృచ్ఛికంగా కలుసుకున్నారు. క్రమంగా మాటలు కలిశాయి. భావాలు ఏకమయ్యాయి. ఇంకేముంది స్నేహబంధం అనే బీజం నాటుకుంది. అదే కాలక్రమంలో చివుళు తొడిగి ముప్పయ్యేళ్ల వటవృక్షంగా ఎదగింది. ఆ ముగ్గురిలో ఒకరు ప్రస్తుత విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కాగా.. ఆయన మిత్రద్వయం పేర్లు శ్యాంప్రసాద్, సుభాన్. హిందూ కుటుంబానికి చెందిన అప్పలనాయుడు స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం వీఎన్‌పురం కాగా క్రిస్టియన్ కమ్యూనిటీకి చెందిన శ్యాంప్రసాద్ కుటుంబానిది క్రిష్ణా జిల్లా పెడన. అలాగే మరో మిత్రుడు ముస్లిం కుటుంబానికి చెందిన సుభానీది రాయలసీమలోని అనంతపురం జిల్లా కదిరి సమీపంలోని గార్ల పెంట గ్రామం. కులాలు, మతాలు వేరైనా.. ఒక ఊరికే కాదు.. ఒక ప్రాంతానికే చెందినవారు కాకపోయినా వీరి ముగ్గురిని కలిపింది రణస్థలం. సరిగ్గా ముప్పై ఏళ్ల క్రితం 1994లో చిగురించిన స్నేహం ఇప్పటికీ గాఢంగా కొనసాగుతోంది.



### ఎలా కలుసుకున్నారు?

ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న పెడనకు చెందిన కెప్టన్ రావు వృత్తిరీత్యా రణస్థలానికి వచ్చారు. అదే సమయంలో ఇంటర్‌మీడియట్ చదువుతున్న కలిశెట్టి అప్పలనాయుడు అతని వద్దే చదువుకున్నారు. ఆ క్రమంలో కెప్టన్ రావు కుమారుడైన శ్యాంప్రసాద్‌తో పరిచయం అయ్యింది. ఇద్దరూ సుమారు ఒకే వయసువారు కావడంతో ఇద్దరి మధ్య స్నేహం కుదిరింది. కాగా ఇంచుమించు అదే కాలంలో రాయలసీమ వాసి అయిన సుభాన్‌కు సెరికల్చర్ డిపార్ట్‌మెంటులో ఉద్యోగం రావడం, రణస్థలంలో పోస్టింగ్ ఇవ్వడంతో ఇక్కడికి వచ్చారు. అప్పట్లో ఈనాడు రిపోర్టర్‌గా పనిచేస్తున్న అప్పలనాయుడు వార్తాసేకరణలో భాగంగా సెరికల్చర్ కార్యాలయానికి వెళ్తుండేవారు. ఆ సమయంలోనే సుభానీతో ఏర్పడిన పరిచయం కాస్త స్నేహంగా మారింది. వారితో శ్యాంప్రసాద్ కూడా జతకలవడంతో ఆ ముగ్గురి మధ్య గాఢమైన స్నేహబంధం అల్లుకుంది. కాలక్రమంలో ఆ బంధం మరింత బలపడింది. ముగ్గురూ ఎక్కడ, ఏ పరిస్థితుల్లో ఉన్నా తరచూ మాట్లాడుకోవడం, కష్టసుఖాలు పంచుకోవడం కొనసాగిస్తున్నారు.

### ఒకరి కష్టం ముగ్గురిదిగా..

భిన్న మతాలు, భిన్న ప్రాంతాలకు చెందిన ఈ స్నేహబృందం చాటుకునే ఆత్మీయత, అభిమానం, గౌరవాల్లో ఏమాత్రం తేడా ఉండదు. అభిప్రాయాలు, అలోచనలు పంచుకుంటూ, పరస్పరం గౌరవం ప్రదర్శిస్తూ బంధాన్ని మరింత పటిష్టం చేసుకుంటున్నారు. తమలో ఏ ఒక్కరికి కష్టం, నష్టం కలిగినా.. అది తమ ముగ్గురికీ కలిగినట్లు భావిస్తారు. బాధపడిపోతారు. దాన్నుంచి బయటపడేందుకు కలిసికట్టుగా ప్రయత్నిస్తారు. దీనికి ఒక ఉదాహరణ చెప్పాలంటే.. ఒకప్పటి కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు కొన్నేళ్ల క్రితం అర్ధరాత్రి విశాఖ నుంచి శ్రీకాకుళం వస్తున్నప్పుడు ఆయన





హార్థిక
LIONS INTERNATIONAL
శుభాకాంక్షలు
మంచికి మారుపేరు, స్నేహశీలి...
సేవాపరులు, అందరి శ్రేయోభిలాషి...
పేదల వైద్యుడు..
Ln. డా॥ బొడ్డేపల్లి సురేష్ గారు
తేది: 04-08-2024నాడు
లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షునిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మీకివియే మా హార్థిక శుభాకాంక్షలు...
Ln. డా॥ బొడ్డేపల్లి సురేష్ గారు
M.D. (Gen)
అధ్యక్షులు: లయన్స్‌క్లబ్, శ్రీకాకుళం సెంట్రల్,
MD: సన్‌రైజ్ హాస్పిటల్, శ్రీకాకుళం.
సాయీశ్వరి ఏజెన్సీస్, బలగ
ఏగిరెడ్డి చిన్నంనాయుడు
(రవితేజ), శ్రీకాకుళం.

• ఎడిటోరియల్

# ప్రధాన పార్టీలకు 'స్థానిక' సవాల్!

సార్వత్రిక ఎన్నికల సమరంలో హోరాహోరీగా తలపడిన రాష్ట్రంలోని రెండు ప్రధాన పార్టీలకు ఇప్పుడు మరో సమరానికి కాలు దువ్వుతున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటించడంతో స్థానిక సమరానికి తెరలేచింది. ప్రభుత్వం మారిన తర్వాత మొదటిసారి జరుగుతున్న ఎన్నిక కావడంతో దీనిపై అందరిలోనూ ఆసక్తి కనిపిస్తోంది. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అయితే అవి ఎమ్మెల్యేల కోటాకు సంబంధించినవి కావడం, అసెంబ్లీలో ప్రస్తుతం ఎన్డీయే కూటమి అపరిమితమైన సంఖ్యాబలం కలిగి ఉండటంతో 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉన్న వైకాపా పోటీ చేయలేదు. ఫలితంగా కూటమి అభ్యర్థులుగా బరిలోకి దిగిన సి.రామచంద్రయ్య, కందుల దుర్గేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కానీ ఈ నెల 30న జరగనున్న విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటు విషయంలో దానికి పూర్తి భిన్నమైన పరిస్థితి ఉంది. ఈ ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలోని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ) కార్పొరేటర్లు, అనకాపల్లి, భీమిలి, యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల కౌన్సిలర్లతో పాటు ఆ జిల్లాలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటర్లుగా ఉన్నారు. ఇప్పటికైతే వీటన్నింటిలోనూ ప్రతిపక్ష వైకాపాకే అత్యధిక సంఖ్యాబలం ఉంది. సుమారు రెండేళ్ల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను అప్పట్లో ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం బహిష్కరించింది. దాంతో 90 శాతానికిపైగా స్థానిక సంస్థలను అధికారంలో ఉన్న వైకాపా చేజిక్కించుకుంది. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలో స్థానిక సంస్థల ప్రతినిధులు 841 మంది ఓటర్లుగా ఉండగా.. వాటిలో 11 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన వాటిలో వైకాపాకు 615 ఓట్లు ఉండగా టీడీపీ కూటమికి 215 ఓట్ల బలమే ఉంది. ఈ లెక్కన చూస్తే వైకాపా విజయం నల్లేరు మీద బండి నడకగానే భావించాలి. కానీ వైకాపాకు ఉన్న సభ్యుల్లో ఎంతమంది ఇప్పటికీ ఆ పార్టీతో ఉన్నారన్నది అనుమానమే. అసెంబ్లీ ఎన్నికలకు ముందునుంచే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతూ వచ్చాయి. వైకాపాకు చెందిన పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు కూటమికి జై కొట్టారు. కొందరు పేరుకు పార్టీలోనే ఉన్నా అసెంబ్లీ ఎన్నికల్లో లోపాయికారీగా వైకాపా అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారన్న వాదనలు ఉన్నాయి. మరికొందరు సైలెంట్‌గా ఉండిపోయారు. ఎన్నికల్లో వైకాపా చిత్తుగా ఓడిపోయి టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో పార్టీ జంపింగులు మరింత వేగం పుంజుకున్నాయి. ఇప్పటికే భీమిలి, నర్సీపట్నం, అనకాపల్లి నియోజకవర్గాల పరిధిలోని వైకాపా స్థానిక ప్రజాప్రతినిధులు కండువాలు మార్చేశారు. మరోవైపు గ్రేటర్ విశాఖకు చెందిన 12 మంది కార్పొరేటర్లు వైకాపాకు బై చెప్పి ఇటీవలే టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. ఈ పరిస్థితుల్లో సంఖ్యాపరంగా వైకాపా బలం ఎక్కువగానే కనిపిస్తున్నా ఎంతమంది పార్టీవైపు ఉన్నారు? ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి ఎంతమంది నిజాయితీగా ఓటు వేస్తారన్నది అనుమానమే. అందుకే ఈ ఎన్నికలో నిలబడేందుకు వైకాపా నేతలు ముందుకు రాలేదని అంటున్నారు. మాజీమంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడుల్లో ఒకరిని అభ్యర్థిగా నిలబెట్టాలని పార్టీ అధినేత జగన్ భావించినా తాజా పరిణామాల నేపథ్యంలో విశాఖ జిల్లాకు చెందిన నాయకులందరినీ తాడేపల్లిలోని తన నివాసానికి పిలిపించుకుని చర్చించిన తర్వాత సీనియర్ నేత బొత్స సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు. తెలుగుదేశం, జనసేనలు కూడా వైకాపాకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులను తమవైపు తిప్పుకొని ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడం ద్వారా వైకాపాను మరోసారి దెబ్బ కొట్టాలన్న లక్ష్యంతో పావులు కదుపుతున్నందున బొత్స అయితే తన రాజకీయ అనుభవం, పరిచయాలను ఉపయోగించి తమ సభ్యులు చేజారకుండా అడ్డుకట్ట వేయగలరని పార్టీ భావించినట్లుంది. మరోవైపు తెలుగుదేశం కూడా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గతంలో తాము కోల్పోయిన స్థానిక సంస్థలను తిరిగి చేజిక్కించుకునేందుకు వ్యూహాలు పన్నుతోంది. ఇప్పటికే పుంగనూరు, కుప్పం, తదితర మున్సిపాలిటీలను టీడీపీ చేజిక్కించుకుంది. తాజాగా చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలను కూడా కైవసం చేసుకుంది. వీటికి జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి ఐదుగురు, వైకాపా నుంచి నలుగురు మొత్తం తొమ్మిదిమంది పోటీ పడగా, టీడీపీకి చెందిన ఐదుగురు విజయం సాధించారు. అయితే విజయవాడలో ఆమధ్య జరిగిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లోనూ తాజాగా కర్నూలు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లోనూ కూటమిని ఎదురొడ్డి వైకాపా విజయం సాధించడం విశేషం. మరోవైపు రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాగా వేసేందుకు టీడీపీ, జనసేనలు కొద్దికాలంగా ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే 12 మంది వైకాపా కార్పొరేటర్లను తమవైపు తిప్పుకున్నాయి. మరికొంతమంది పార్టీ మారితే తప్ప గ్రేటర్ విశాఖను దక్కించుకోవడం కూటమికి సాధ్యం కాదు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నిక కూడా రావడంతో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. విశాఖ కార్పొరేటర్లతో పాటు జిల్లాలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను లాక్కొని విజయం సాధించాలని కూటమి.. దాని వ్యూహాలను భగ్నం చేసి ఎమ్మెల్సీ సీటు గెలుచుకోవడం ద్వారా సార్వత్రిక ఓటమితో నిరాశలో కూరుకుపోయిన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని వైకాపా యత్నిస్తున్నాది.





# ప్రకృతి మాత్రం ఎంతని భరిస్తుంది?

**ప్రకృతి సహనానికీ ఒక హద్దుంటుంది. కుంగిపోయే ఉత్తరాఖండ్ దేవభూముల కొండల్లో, కొట్టుకుపోయే వయనాడ్ దేవతల సొంతింటి (గాడ్స్ ఓన్ కంట్రీ) కొండ బురదల్లో మాధవ్ గాడ్గిల్ నివేదికలు, హెచ్చరికలు వెతుక్కునే నిర్లక్ష్యం ఇంటిపేరైన జాతి మనది. కేరళ వయనాడ్ పెను ఉపద్రవం మీద అకడమిక్ డిబేట్లకు ఇక ఆకాశమే హద్దు. టీ తోటల అంచుల్లో బురదలో బురదగా మిగిలిన తోటివారి కోసం ఉన్నవారి కన్నీళ్లకూ ఆకాశమే హద్దు. వయనాడ్ బురదలో లేచి శవాలు మాట్లాడలేని వేళ 'త్వం శుంఠ అంటే త్వం శుంఠ' అంటూ శుంఠత్వంలో పోటీలు పడే రాజకీయ పక్షులు బురద చల్లుకోవడానికి కూడా ఇప్పుడు ఆకాశమే హద్దు.**

## అప్పుడు ఉత్తరాఖండ్ - ఇప్పుడు వయనాడ్

ఉత్తరాఖండ్ జోషీమఠ్ కుంగినప్పుడు హిందీ, ఇంగ్లీషు మీడియాలో చాలా చర్చ జరిగింది. జరగాలి కూడా. కొండకోనల మధ్య ఒక కొండ మీది ఊరు ఎందుకు కుంగిపోతోందో కారణం తెలియడం లేదని ఆ రాష్ట్ర ప్రభుత్వం అమాయకత్వం నటించింది. భూభౌతిక శాస్త్రవేత్తలు, భూ కంపాలను అధ్యయనం చేసే నిపుణులు, నీటిపారుదల నిపుణులు, అటవీ పర్యావరణ శాస్త్రవేత్తలు మూడు, నాలుగు దశాబ్దాలుగా చేసిన హెచ్చరికలన్నీ జోషీమఠ్ ఇళ్ల పగుళ్లలో, నెర్రెలు చీలిన వీధుల్లో, కూలిన, కూలుతున్న పైకప్పుల్లో మనం తాపీగా వెతుక్కోవచ్చు. అకడమిక్ ఇంట్రెస్ట్ కోసం వివరంగా చదువుకోవచ్చు. అనేక కమిటీల నివేదికలు, హెచ్చరికలు ప్రభుత్వ వెబ్ సైట్లలో ఎందుకు మాయం అయ్యాయో అర్థం చేసుకోవచ్చు.

జోషీమఠ్ ఇక ఏమాత్రం నివాసయోగ్యం కాదని ఊరు ఊరంతా ఖాళీ చేయించారు. ఇప్పటికి 5.4 సెంటీమీటర్లు కుంగిన నేల భవిష్యత్తులో ఇంకా ఎంత లోతుకు కుంగుతుందోనని ఆందోళనతో మనం మరింత కుంగిపోవడం తప్ప చేయగలిగింది లేదు.

ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, సిక్కిం, కేరళ లాంటి పర్వత ప్రాంతాల్లో ఇంకెన్ని శాశ్వతంగా ఖాళీ చేయాల్సిన జోషీమఠ్‌లు ఉన్నాయన్నదే ఆందోళనపడాల్సిన విషయం. ఒక్క ఉత్తరాఖండ్‌లోనే పూర్తయినవి కాక ప్రస్తుతం పనులు జరుగుతున్నవి తొమ్మిది వేల మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో సగం పూర్తయ్యే దశలో ఉన్నాయి. నాలుగు పరమ పవిత్ర పుణ్యక్షేత్రాలను కలిపే చార్ ధామ్ హైవే ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇవికాక టూరిస్టు ప్రాజెక్టులు లెక్కలేనన్ని.


ఇప్పుడు అర్థమయ్యిందా? జోషీమఠ్ దానికదిగా కుంగుతోందా? ఎవరిచేతయినా బలవంతంగా కుంగింపబడుతోందా? **జోషీమఠ్ ఊళ్లో ప్రాణనష్టం జరగలేదు కాబట్టి ఊపిరి పీల్చుకున్నామని చెప్పుకునే ప్రభుత్వం.. గూడు వదిలి నీడలేని నిరాశ్రయులకు ఏ భరోసా ఇచ్చింది?** పర్వత ప్రాంతాలు, ప్రత్యేకించి హిమాలయ సానువులన్నీ టూరిస్టుల తాకిడితో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నాయి. దీనికి తోడు హైడెల్ పవర్ ప్రాజెక్టులు, అంతులేని ఆధునిక వసతుల కోసం నిర్మాణాలు కలిపి దేవభూములను నిలువునా ముంచుతున్నాయి. **ఏ ప్రాంతం ఎంత బరువును తట్టుకోగలదో, ఏ వసతులకు ఎంతవరకు అనువో ఈరోజుల్లో శాస్త్రీయంగా నిర్ణయించవచ్చు. పునాదుల అవసరమే లేని చెక్క ఇళ్లు, మట్టి గోడల ఇళ్లు ఉత్తరాఖండ్‌కు అవసరమని ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. కానీ ఆచరణలో రాజుగారి కొలువులో పాలకు బదులు అందరూ నీళ్లే పోస్తూ ఉంటారు.**






ఉత్తరాఖండ్ గతం. ఇప్పుడు కేరళ వంతు. వాయనాడ్ విషాదం మానవ తప్పిదమేనని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆధారాలతో నిరూపిస్తున్నారు. గుజరాత్ దిగువ భాగంలో మొదలై మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు దిగువ వరకు వ్యాపించిన పశ్చిమ కనుమలు దాదాపు 25కోట్ల మందికి జీవనాధారం. ఒక పక్క పాతాళం లోతులు చూసేలా అంతులేని మైనింగ్, మరోపక్క ఆకాశమే హద్దుగా పర్యాటక కేంద్రాల విస్తరణ పశ్చిమ కనుమల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నా పట్టించుకున్న పాపాత్ముడు లేడు. కూర్చున్న కొమ్మనే నరుక్కుంటున్నామని 2010లో పశ్చిమ కనుమల స్థితిగతులపై అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన ప్రఖ్యాత పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత మాధవ్ గాడ్గిల్ గుండెలు బాదుకుంటున్నారు. 2011లో నివేదిక ఇచ్చినప్పుడు మన నిర్లక్ష్యాన్ని ఆయన తప్పుపట్టారు. బాధపడ్డారు. ఇప్పుడు కూడా బాధపడుతున్నారు. రేపు కూడా బాధపడుతూనే ఉంటారు. ఎల్లుండి కూడా బాధపడాల్సిందే.

– పమిడికాల్వ మధుసూదన్




**కథ:** చంద్రశేఖర్ అలియాస్ చందు (అశ్విన్ బాబు) ఒక లోన్ రికవరీ ఏజెంట్. చిన్నతనంలోనే తన తండ్రిని కోల్పోయిన అతడికి దేవుడి మీద అస్సలు నమ్మకం ఉండదు. ఓ వైపు ఉద్యోగం చేసుకుంటూ.. ఇంకోవైపు ఓ అమ్మాయితో ప్రేమలో పడిన చందు.. తన చెల్లి పెళ్లి చేయడానికి రెడీ అవుతున్న టైంలో జరిగిన ఓ గొడవలో తన కళ్లు పోతాయి. సమయానికి కళ్లు దొరకడంతో డాక్టర్ శస్త్రచికిత్స చేసి కొత్తవి అమరుస్తాడు. కానీ ఆ కళ్లు పెట్టినప్పటి నుంచి చందుకు రకరకాల సమస్యలు మొదలవుతాయి. తన జీవన శైలి మారిపోతుంది. తలతిరగడంతో పాటు రకరకాల జ్ఞాపకాలు వెంటాడుతుంటాయి. ఇంతకీ ఆ కళ్ల వెనుక కథేంటి.. వాటి వల్ల చందుకు ఏం జరిగింది.. సిటీలో జరుగుతున్న కొన్ని హత్యలకు ఈ కళ్లకు లింకేటి.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**సాంకేతిక వర్గం:** వికాస్ బడిస సంగీతం మెప్పించలేదు. ఉన్న రెండు పాటలు ఏదో అలా అలా సాగిపోతాయి. నేపథ్య సంగీతం చెవుల తుప్పు వదలగొట్టేస్తుంది. యాక్షన్ సీక్వెన్సులు అసలే విసిగిస్తుంటే.. విపరీతమైన శబ్దాలతో వాటిని మరింత ఇబ్బందికరంగా తయారు చేశాడు మ్యూజిక్ డైరెక్టర్. చాలా చోట్ల ఆర్ఆర్ లౌడ్‌గా అనిపిస్తుంది. థ్రిల్లర్ సినిమాలకు తగ్గట్లు ఉత్కంఠ రేకెత్తించేలా స్కోర్ సాగలేదు. శివేంద్ర దాశరథి ఛాయాగ్రహణం ఓకే. నిర్మాతలు కథను నమ్మి.. అశ్విన్ బాబు స్థాయికి మించి బాగానే ఖర్చు పెట్టారు. సినిమాలో ప్రొడక్షన్ వాల్యూస్ కనిపిస్తాయి. దర్శకుడు అబ్దుల్ అప్సర్ ప్రయత్నాన్ని.. కష్టాన్ని తక్కువ చేయలేం. అతను కసరత్తు చేసిన విషయంలో తెరపై కనిపిస్తుంది. కానీ థ్రిల్లర్ కథకు ఉత్కంఠ రేకెత్తించే కథనాన్ని జోడించలేకపోయాడు. కాన్సెప్ట్ బాగున్నా.. నరేషన్ గందరగోళంగా సాగడం.. చాలా విషయాలు చెప్పాలని చూడడం వల్ల సినిమా గాడి తప్పింది.

# కలగాపులగం!

**నటీనటులు:** గత ఏడాది 'హిడింబ'తో ఆశ్చర్యపరిచాడు అశ్విన్ బాబు. ఆ సినిమా అంతగా మెప్పించకపోయినా భిన్నమైన కథను ప్రయత్నించాడు. ఇప్పుడు 'శివం భజే'లోనూ అతను రొటీన్ కు భిన్నమైన కథే ట్రై చేశాడు. కానీ ఈ కథలకు అతను అంత యాప్ట్ గా మాత్రం అనిపించడం లేదు. తన అప్పియరెన్స్ కానీ.. తన పాత్రకు పెట్టే ఎలివేషన్ సీన్లు కానీ.. పెద్ద మాస్ హీరో అయిపోవాలన్న కోరికను చూపెడతాయి. ఇలాంటి కథల్లో అలాంటి సీన్లు ఎంతమాత్రం పండవు. అశ్విన్ చూడ్డానికి బాగున్నా.. నటన ఏమంత గొప్పగా అనిపించదు. 'హిడింబ'లో అక్కడక్కడా పెర్ఫామెన్స్ అయినా కనిపిస్తుంది కానీ.. 'శివం భజే'లో అది కూడా మిస్సయింది. హీరోయిన్ దిగంగన సూర్యవంశీ గురించి చెప్పుకోవడానికి ఏమీ లేదు. గ్లామర్.. నటన.. ఇలా ఏ కోణంలోనూ ఆమె ప్రత్యేకత చూపించలేకపోయింది. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చేశాడు. కానీ అతడి నటన కృత్రిమంగా అనిపిస్తుంది. మురళీ శర్మ పర్వాలేదు. బ్రహ్మాజీ కామెడీ పెద్దగా పేలలేదు. హైపర్ ఆది కనిపించినపుడల్లా తనకు అలవాటైన రీతిలో పంచులేశాడు కానీ.. వాటి వల్ల కూడా పెద్దగా ప్రయోజనం లేకపోయింది. తులసి.. తనికెళ్ల భరణి.. అయ్యప్ప పి.శర్మ తమ పాత్రల్లో ఓకే అనిపించారు.

**కథనం-విశ్లేషణ:**

ఏ కథను ఎలా చెప్పాలి అని లిఖిత నిబంధనలు లేకపోవచ్చు కానీ.. ఆ కథకు తగ్గ శైలిలో కథనాన్ని నడిపిస్తే.. ఒక మూడ్ క్రియేట్ చేస్తేనే ప్రేక్షకులు అందులో ఇన్వాల్వ్ అవుతారు. ముఖ్యంగా థ్రిల్లర్ సినిమాలకు ఇది చాలా అవసరం. వాటి నడత పూర్తిగా వేరుగా ఉంటుంది. అందులోకి ఏవేవో జానర్లు.. కమర్షియల్ మసాలాలు తెచ్చి కలిపిస్తే.. చాలా అంశాలు చెప్పాలని చూస్తే అసలు కథ చెడిపోతుంది. 'శివం భజే' విషయంలో అదే జరిగింది. పేరు చూసి ఇదేదో 'కాంతార' తరహా ఫాంటసీ టచ్ ఉన్న సినిమాలా కనిపిస్తుంది కానీ.. వాస్తవానికి ఇది ఒక మెడికల్ స్కామ్ చుట్టూ నడిచే థ్రిల్లర్ సినిమా. మెయిన్ ప్లాట్ ఆసక్తికరంగానే అనిపిస్తుంది. ఐతే 'కాంతార' సహా కొన్ని చిత్రాల ప్రభావంతో ఆ తరహా దేవుడు-కల్చర్ అంటూ అవసరం లేని అంశాలను ఇందులో కలిపడానికి ట్రై చేశారు. అది చాలదన్నట్లు చైనా-పాకిస్థాన్ అంటూ సరిహద్దు గొడవల్ని కూడా తీసుకొచ్చారు. వీటన్నింటి మధ్య హీరో ఎలివేషన్లు.. హైపర్ ఆదిని పెట్టి సిల్లీ కామెడీలు.. హీరో హీరోయిన్ల రొమాన్స్.. ఇలా ఏ మసాలానూ వదల్లేదు. వీటన్నింటి మధ్య అసలు కథ పక్కదారి పట్టి 'శివం భజే' ఎటూ కాని సినిమాలా తయారైంది.

మనిషికి జంతువుల అవయవాలు అమర్చే 'జీనో ట్రాన్స్ ప్లాంటేషన్' నేపథ్యంలో బహుశా ఇప్పటిదాకా తెలుగు సినిమాల్లో ఎవ్వరూ కథ రాసి ఉండకపోవచ్చు. కొత్త దర్శకుడు అబ్దుల్ అప్సర్ ఈ పాయింట్ మీద కథ రాసి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచడానికి ట్రై చేశాడు. ఇది సినిమాలో సర్ప్రైజ్ పాయింట్. దాని చుట్టూ నడిపిన సన్నివేశాలు కూడా ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతాయి. ఐతే ఈ పాయింట్లోకి కథ రావడానికే చాలా టైం పటేస్తుంది. వరుస హత్యలు.. ల్యాబ్‌లో ప్రయోగాల చుట్టూ కథను ఆసక్తికరంగానే ఆరంభించినా.. తర్వాత సాధారణమైన సన్నివేశాలతో 'శివం భజే' విసిగిస్తుంది. హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్ కానీ.. హీరో-హైపర్ ఆది మధ్య వచ్చే కామెడీ సీన్లు కానీ కనీస స్థాయిలో కూడా ఎంగేజ్ చేయవు. అవి చాలవన్నట్లు హీరో ఎలివేషన్ కోసం అవసరం లేని ఫైట్లు పంటి కింద రాళ్లలా తగులుతుంటాయి. ఇంటర్వెల్ ముంగిట మలుపు వచ్చాక కానీ.. ప్రేక్షకులు కథలో ఇన్వాల్వ్ కారు. అక్కడి నుంచి దర్శకుడు కొంచెం టెంపో మెయింటైన్ చేశాడు. మొదట్నుంచి అనేక విషయాలు చూపిస్తూ.. అనేక ప్రశ్నలు సంధిస్తూ సాగడం వల్ల.. జవాబుల కోసం ఆసక్తిగా సినిమా చూస్తాం. చిక్కుముడులను విప్పే క్రమంలో వచ్చే సన్నివేశాలు పర్వాలేదని పిస్తాయి.

ఐతే థ్రిల్లర్ చిత్రాల్లో ఉండాల్సిన ఉత్కంఠను క్రియేట్ చేయడంలో మాత్రం 'శివం భజే' విఫలమైంది. ఈ కథకు 'కాంతార' తరహా ట్రీట్మెంట్ ఇవ్వడానికి చేసిన ప్రయత్నం పూర్తిగా బెడిసికొట్టేసింది. క్లైమాక్స్ సీన్లయితే 'కాంతార' నుంచి దించేసినట్లు అనిపిస్తాయి. ఆ సీన్లు మరీ వెటకారంగా తయారయ్యాయి. మరోవైపు చైనా-పాకిస్థాన్ కుట్ర అంటూ ఈ కథలో పెద్ద పెద్ద విషయాలను చూపించారు కానీ.. అవి అస్సలు సింక్ కాలేదు. లాజిక్ లేకుండా సిల్లీగా అనిపించేలా ఆ సన్నివేశాలను డీల్ చేయడంతో అవి కూడా తేడా కొట్టాయి. జీనో ట్రాన్స్ ప్లాంటేషన్ నేపథ్యంలో నడిచే సన్నివేశాలు.. దాని చుట్టూ కొంత ఉత్కంఠ వల్ల మాత్రమే 'శివం భజే' అక్కడక్కడా ఆసక్తి రేకెత్తిస్తుంది. దర్శకుడు చాలా అంశాలు చెప్పాలని చూసి దేన్నీ సరిగా ప్రెజెంట్ చేయలేకపోయాడు. సినిమా కలగా పులగంగా తయారైంది. మరీ రొటీన్ అనిపించకపోవడం.. కొత్త కాన్సెప్ట్ ట్రై చేయడం 'శివం భజే'లో చెప్పుకోదగ్గ విషయాలు. సెకండాఫ్ పర్వాలేదనిపించినా.. కానీ ఒక పకడ్బందీ థ్రిల్లర్ చూసిన ఫీలింగ్ అయితే కలగదు.

– తుపాకి.కామ్ సౌజన్యంతో...

# పంతం విడదీసింది.. లక్ష్యం కలిపింది..!



## ఓవైపు ఒలింపిక్స్ పతకాలు..
### మరోవైపు చర్చనీయాంశమైన గురు-శిష్యుల విభేదాలు





పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన భారతీయ మహిళగా మనూభాకర్ ఇప్పుడో సంచలనం. వార్తల్లో వైరల్. సాధారణంగా క్రీడాకారులతో పాటు వారి కోచెస్ ఎవరూ అనే చర్చ కూడా వస్తుంటుంది. ఈ క్రమంలో ప్యారిస్ ఒలింపిక్స్‌లో మనూ విజయం వెనుకున్న కోచ్ ఎవరనే చర్చ నుంచి ఇప్పుడు కోచ్ రాణాకు, తన శిష్యురాలైన మనూకు మధ్య గతంలో నెలకొన్న వివాదంపైకి ఆ చర్చ కాస్తా మళ్లింది. మరి వారిద్దరినీ ఓ కుదుపు కుదిపేసిన ఆ వివాదమేంటి..?

**రాణా వర్సెస్ భాకర్ మధ్య అసలేం జరిగింది..?**

మొట్టమొదటిసారి 2018 కామన్ వెల్త్ గేమ్స్ కంటే ముందు జస్పాల్ రాణాతో మనూభాకర్‌కు గురు, శిష్యుల బంధమేర్పడింది. అదే భాకర్ షూటింగ్ కెరీర్‌లో ఓ కీలక మలుపు కూడా. అలా 16 ఏళ్ల ప్రాయంలోనే గోల్డ్‌మెడల్ సాధించిన మహిళా షూటర్‌గా మనూభాకర్ వార్తల్లోకెక్కింది. కోచ్‌గా రాణాతో మనూభాకర్ శిష్యబంధం మరింత బలపడింది. 2019లో జరిగిన ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వహించిన వరల్డ్ కప్ గేమ్స్‌లో మనూభాకర్, సౌరభ్ చౌదరీతో కలిసి సాధించిన ఐదు బంగారు పతకాలు భాకర్‌లో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. అయితే అదే సమయంలో మనూభాకర్‌కు తన కోచ్ జస్పాల్ రాణాతో విభేదాలూ మొదలయ్యాయి. ఒకేసారి పదిమీటర్ల పిస్టల్ షూటింగ్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ పార్టిసిపేట్ చేస్తూ మరోవైపు 25 మీటర్ల పిస్టల్ షూటింగ్‌కూ సిద్ధమవ్వడమంటే.. ఓ యంగ్ షూటర్‌కు అయ్యే పని కాదనేది కోచ్ జస్పాల్ రాణా నిశ్చితాభిప్రాయం. కానీ, దాన్ని మనూభాకర్ అంగీకరించలేకపోయింది. జస్పాల్ రాణా శిష్యురాలిగా వైదొలిగింది. అయితే, అదే సమయంలో మనూభాకర్ తీవ్ర మానసిక ఒత్తిడికీ గురైంది. తన కోచ్ అన్న మాటలు, నెలకొన్న విభేదాలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసి తనపైన తనకే నమ్మకం లేనంతగా ఒక దశలో కృంగిపోయింది.

**కోచ్ జస్పాల్‌కు ఘాటైన సందేశం!**

2021 వరకూ కూడా ఆ విభేదాలు కోచ్ రాణాకు, శిష్యురాలైన భాకర్‌కూ మధ్య అంతర్గతంగానే కొనసాగాయి. ఆ సమయంలో ఒలింపిక్స్ క్వాలిఫైయింగ్ కోసం న్యూఢిల్లీలో 2021 మార్చి 21లో జరుగుతున్న వరల్డ్ కప్ సమయంలో అవి తారాస్థాయికి చేరి డ్రమటిక్‌గా మారాయి. తన కోచ్ తన పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి తట్టుకోలేక కోపంతో మనూభాకర్ తన అసంతృప్తిని చాటుతూ ఫోన్‌లో రాణాకు ఓ సందేశాన్ని కూడా పంపింది.

**ఇంతకీ ఏంటా సందేశం..?**

ఇప్పుడు మీకు సంతోషమేనా..? అభినందనలంటూ ఇంగ్లీష్‌లో టైప్ చేసి పంపిన ఆ మెస్సేజ్ రాణాను ఒకింత అసహనానికి గురిచేసింది.

**కోచ్ చర్యతో మరో టర్న్ తీసుకున్న ఎపిసోడ్!**

అయితే, ఆ డ్రామా అక్కడితో ఆగిపోలేదు. ఆ రోజు జరిగిన 10 మీటర్ల షూటింగ్‌లో చింకీ యాదవ్ గోల్డ్ మెడల్, మనూభాకర్ కాంస్య పతకం సాధించారు. అదిగో అప్పుడు కోచ్ జస్పాల్ రాణా మనూభాకర్ తనకు పంపిన సందేశాన్ని తన టీషర్ట్‌పై బాహాటంగా వెనుక వీపువైపు డిస్ ప్లే చేయడం మరింత నాటకీయ పరిణామాలకు దారితీసింది. ఆ పరిణామం మనూభాకర్ కంటే కూడా భారత్ తరఫున సుమారు 600 జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించిన షూటర్‌గా.. కామన్ వెల్త్, ఆసియా క్రీడల్లో స్వర్ణపతకాలు సాధించిన క్రీడాకారుడిగా.. తీవ్ర జ్వరంలోనూ స్వర్ణాన్ని ముద్దాడిన యోధుడిగా.. షూటింగ్‌పై తనకున్న అంకితభావంతో ఏర్పాటు చేసిన డెహ్రాడూన్‌లోని జస్పాల్ రాణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆఫ్ టెక్నాలజీ నిర్వాహకుడిగా.. మనూభాకర్ వంటి అప్ కమింగ్ షూటర్స్‌కు కోచింగ్ ఇస్తున్న కోచ్‌గా రాణాకే మైనస్‌గా మారింది. దాంతో తన కోచ్ పదవే పోయింది. దాంతో రాణా గత మూడేళ్ల నుంచీ ప్యారిస్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఓ చిన్న పట్టణంలో ఓ నిరుద్యోగిగా కాలాన్ని గడుపుతున్నాడు.

**టోక్యో పరాజయం తర్వాత మనూలో పరివర్తన!**

కానీ, మనూభాకర్‌లో వచ్చిన పరివర్తన కారణంగా.. గత 3 ఏళ్లుగా ఓ నిరుద్యోగిగా ఇబ్బంది పడుతున్న రాణానే మళ్లీ తన కోచ్‌గా ఉండాలని భావించింది. ఎందుకంటే గతంలో జరిగిన టోక్యో ఒలింపిక్స్‌లో మనూభాకర్ సరైన ప్రదర్శన కనబర్చలేకపోయింది. ఆ పరాజయం ఆమెను వెంటాడింది. దాంతో జరిగిందేదో జరిగిపోయిందనుకుని మళ్లీ గురువు జస్పాల్ రాణాను సంప్రదించింది. అందుకు ఆయనా ఒప్పుకున్నాడు. అలా ప్యారిస్ ఒలింపిక్స్ పిస్టల్ షూటింగ్‌కు మళ్లీ రాణానే గురువయ్యాడు మనూభాకర్‌కి. పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ సమయంలో కూడా తననే గమనిస్తున్న కోచ్ వైపు ఓ లుక్కేసిన మనూ.. ఆ తర్వాత తన కోచ్‌ను చూశాక సమకూరిన ధైర్యంతో తాను గురి తప్పకుండా లక్ష్యం వైపు దృష్టి సారించింది. స్వర్ణమో, రజతమో రాలేదన్న ఓ బెంగ ఉండవచ్చుగాక.. కానీ, తనకు కోచ్‌తో ఏర్పడ్డ విభేదాల తర్వాత తీవ్ర మానసిక ఒత్తిడిలోకి వెళ్లిన మనూ మళ్లీ తిరిగి పుంజుకుని కాంస్యాన్ని సాధించింది. వ్యక్తిగత విభాగంలో కాంస్యంతో పాటు డబుల్స్‌లో కూడా కాంస్యాన్ని సాధించి విశ్వక్రీడల్లో షూటింగ్ విభాగంలో మొట్టమొదటగా రెండు కాంస్యాలందుకున్న భారతీయ మహిళా షూటర్‌గా చరిత్ర సృష్టించింది.

**తమ మధ్య వివాదాన్ని రివీల్ చేసిన రాణా!**

ప్యారిస్‌లో మనూభాకర్ సాధించిన విజయాలపై తన సంతృప్తిని వ్యక్తం చేసిన జస్పాల్ రాణా.. తన శిష్యురాలికి అభినందనలూ తెలిపాడు. తన శిష్యురాలిగా మనూభాకర్ గెలుపు జస్పాల్ రాణాలోనూ ఆనందానికి కారణమైనా.. ఇంతకాలం తానెదుర్కొన్న సవాళ్లతో ఏదో ఓ మూల ఓ వెలితి మాత్రం ఆయనలో అలాగే కనిపిస్తోంది. ఇండియాకు తిరిగి రావాలనుకుంటున్నారా? అన్న ఓ ప్రశ్నకూ ఒకింత భావోద్వేగానికి గురైనాడు. కానీ, ఇప్పుడు తన ఆర్థిక పరిస్థితి కూడా ఏమంత బాగా లేకపోవడం.. గత మూడేళ్లుగా తనకు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచిగానీ.. లేదా, ఏ ఇతర ఎజెన్సీల నుంచిగానీ నెలవారీ జీతం కూడా అందని పరిస్థితుల్లో తప్పేలా లేదు. ఈ తన లైఫ్ స్టోరీని రెవ్‌స్పోర్ట్జ్ అనే న్యూస్ పోర్టల్ ప్రతినిధితో పంచుకున్నాడు కోచ్ రాణా.

మనూభాకర్ విజయం ఇప్పుడు జస్పాల్ రాణాకు ఆనందాన్నిచ్చినా.. ఆ విజయం వెనుక తన ప్రోద్బలం, ప్రోత్సాహమున్నా.. ఇప్పుడు తను మాత్రం కేవలం మనూభాకర్ వ్యక్తిగత కోచే తప్ప.. క్రీడావిభాగంలో ఎలాంటి ఉపాధి లేని ఓ నిరుద్యోగి. ఓవైపు తన శిష్యురాలిలో విజయోత్సాహం కనిపిస్తుంటే.. తాను షూటింగ్‌ను ప్రేమించినందుకు తనకు జరిగిన అన్యాయం, అవమానానికి ఆ మథనం మాత్రం ఇంకా కోచ్ రాణాలో కనిపిస్తూనే ఉంది.

**వివాదం నుంచి విజయం వైపు..**

పాయింట్ బ్లాంక్‌లో ఏర్పడ్డ విభేదాలు.. గురుశిష్యుల జీవితాలనే మార్చేశాయి. అయితే, ఈగోస్‌ను పక్కనబెట్టి మనూభాకర్ మళ్లీ తన వ్యక్తిగత కోచ్‌గా జస్పాల్ రాణాను ఎంచుకోవడమే ఆమె మొదటి విజయం. కాగా ఇప్పుడు ఒలింపిక్స్‌లో సాధించిన పతకాలు మన దేశం తరఫున ఆమె కెరీర్‌లోనే అత్యున్నతం. మొత్తంగా ఇద్దరు గురుశిష్యులు లక్ష్యం కోసం చేసిన ప్రయాణంలో కొన్ని ఒడిదుడుకులెదుర్కొన్నా అంతిమంగా దేశం పేరును నిలబెట్టిన సక్సెస్ స్టోరీ ఇది. ఇప్పుడు కావల్సిందల్లా జస్పాల్ రాణాను నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వంటి ఏజెన్సీలు తిరిగి సమున్నతంగా గౌరవించాలి. అప్పుడే తనకు జరిగిన గాయాలకు కొంతైనా ఊరట కల్గి మరింత మంది మనూభాకర్లు తయారు కావడానికి ఓ అవకాశం ఏర్పడుతుంది. అలాగే, మనూ మరింత ముందుకెళ్లి స్వర్ణాలను ముద్దాడాలి.

- రమణ కొంటికర్ల

---

## సిక్కోలుపై విషం కక్కుతున్నాయ్!

మొదటిపేజీ తరువాయి

పాలిట విలన్లుగా మారుతున్నాయంటే నమ్మశక్యం కాకపోయినా చేదు వాస్తవం. పర్యావరణ పరిరక్షణ, పట్టణాల్లో సుందరీకరణ పేరుతో దేశవ్యాప్తంగా మొక్కలు నాటే సంప్రదాయం బాగా వేళ్లూనుకుంది. ప్రభుత్వాల ప్రోత్సాహంతో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా మొక్కలు నాటడం, పెంపకం కార్యక్రమాల్లో విద్యార్థుల నుంచి అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తున్నాయి. అందులో భాగంగానే శ్రీకాకుళం నగరపాలక సంస్థ అధికారులు నగరంలోని ప్రధాన మార్గాల్లో రోడ్లకు ఇరువైపులా, మధ్యలో ప్రజలకు నీడనివ్వడంతోపాటు సుందరీకరణకు తోడ్పడేలా మొక్కలు నాటించారు. నగరంలోని ఇతర మార్గాల మాటెలా ఉన్నా కీలకమైన పాలకొండ రోడ్డులో నాటిన కోనోకార్పస్ మొక్కలు ఇప్పుడు తాటిచెట్లకు మించిన ఎత్తుకు పెరిగి సుందరత్వాన్ని ఇనుమడింపజేసినా అవి పంచిపెడుతున్న అనారోగ్యమే ఇప్పుడు ఆందోళన పెంచుతోంది. ఏడురోడ్ల జంక్షన్ నుంచి డే అండ్ నైట్ జంక్షన్ వరకు రోడ్డు మధ్యలోని డివైడర్లలో వందకు పైగా చెట్లు ఉన్నాయి.

**వీటి వల్ల నష్టం ఏమిటంటే?**

సాధారణంగా వనాలు, అడవులు ఉన్న ప్రాంతాల్లో వాతావరణం స్వచ్ఛంగా ఉండటానికి చెట్లు దోహదపడతాయి. గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచి ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి. అందుకే వృక్షాలను మానవాళికి మిత్రులుగా భావిస్తారు. కానీ కోనోకార్పస్ చెట్ల వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ఇంకా అనేక అనర్థాలు సంభవిస్తాయని పర్యావరణ నిపుణులు, వృక్షశాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ చెట్ల వల్ల పచ్చదనం పెరుగడం, పరిసరాలు కొత్త శోభ సంతరించుకోవడం వాస్తవమే అయినా దాని మాటున ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ఈ చెట్లు రాల్చే పుప్పడి అత్యంత ప్రమాదకరమైనది. దీనివల్ల గాలి కలుషితమవుతుంది. దాన్ని పీల్చేవారు దగ్గు, కఫం, జలుబు వంటి ఆస్తమా లక్షణాలతో బాధపడతారు. కరోనా బాధితుల మాదిరిగానే ఊపరితిత్తుల సమస్యలు పెరుగుతాయి. ఎంత ఖర్చు పెట్టినా ఎన్ని మందులు వాడినా ఒకపట్టాన ఇవి తగ్గవు. పైగా ఈ మొక్కలు పెరుగుతున్నకొద్దీ వాటి వేళ్లు సమీపంలోని భవనాలు, ఇతర నిర్మాణాల్లోకి చొచ్చుకుపోయి పగులు వారేలా చేస్తాయి. దాంతో నిర్మాణాలు బలహీనపడి కూలిపోయే ప్రమాదం ఉంటుంది.

**పలు దేశాల్లో ఇప్పటికే నిషేధం**

కోన్ ఆకారంలో పెరుగుతాయి కనుక ఈ చెట్లను కోనోకార్పస్ అన్న పేరు వచ్చింది. ఇది ఉత్తర అమెరికా ప్రాంతానికి చెందిన మాంగ్రోవ్ జాతికి చెందింది. ఎత్తుగా, వేగంగా పెరుగుతూ కాలాలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ పచ్చగా ఉంటుంది కనుక ఈ మొక్కలను అనేక దేశాలు పర్యావరణ పరిరక్షణ పేరుతో నాటడం ప్రారంభించాయి. మరోవైపు ఎడారి ప్రాంతాలైన అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఇసుక గాలుల తాకిడిని తట్టుకునేందుకు కోనోకార్పస్ చెట్ల పెంపకాన్ని విరివిగా చేపట్టారు. ఆ క్రమంలోనే ఈ మొక్కలు మనదేశంలోకి, మన శ్రీకాకుళంలోకి కూడా ప్రవేశించాయి. అయితే కొంతకాలానికే వీటి వల్ల కలిగే అనర్థాలను గుర్తించిన పర్యావరణవేత్తలు ఈ చెట్ల పెంపకాన్ని నిషేధించాలని హెచ్చరిస్తున్నారు. ఆ మేరకు పలు దేశాలు కోనోకార్పస్ చెట్ల పెంపకాన్ని ఇప్పటికే నిషేధించాయి.

**కేంద్రం నిషేధించినా..**

కోనోకార్పస్ వల్ల జరిగే అనర్థాలు, వృక్షశాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతోపాటు వ్యక్తిగతంగా కూడా ఈ మొక్కలు పెంచవద్దని హెచ్చరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ అవి అమలవుతున్న దాఖలాలు లేవు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈ చెట్ల పెంపకాన్ని నిషేధించింది. ఆ రాష్ట్రంలో హరితహారం పేరుతో కోట్లాది రూపాయలతో చేపట్టిన కార్యక్రమాల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలు, లక్షల సంఖ్యలో కోనోకార్పస్ మొక్కలు నాటేశారు. దీనివల్ల ముప్పును గుర్తించిన అక్కడి ప్రభుత్వం ఇప్పుడు ఏపుగా పెరిగిన ఆ చెట్లను సమూలంగా నరికివేయించేందుకు మళ్లీ పెద్ద మొత్తం నిధుల ఖర్చుతో టెండర్లు పిలిచింది. ఇక మన రాష్ట్రంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో కాకినాడలో ఇప్పటికే సుమారు ఐదువేల కోనోకార్పస్ చెట్లను సమూలంగా తొలగించారు. అయితే శ్రీకాకుళం నగరపాలక సంస్థ అధికారులు మాత్రం ఆ దిశగా ఇంకా చొరవ చూపించడంలేదన్న విమర్శలు పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని శ్రీకాకుళంతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న కోనోకార్పస్ చెట్లను తొలగించడంతోపాటు ఇకనుంచి ఈ రకం మొక్కల ఉనికే లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

---

## జిల్లాలో బీఎస్ఎన్ఎల్ 4జి సేవలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

బీఎస్ఎన్ఎల్ దశలవారీగా 4జి టెక్నాలజీని శ్రీకాకుళం జిల్లాలో ప్రవేశపెడుతోంది. వినియోగదారులు 2జి/3జి సిమ్‌కార్డును తక్షణమే 4జి సిమ్‌గా అప్‌గ్రేడ్ చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ శ్రీకాకుళం జిల్లా జనరల్ మేనేజర్ నాయుడు మద్రి శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 4జికి అప్‌గ్రేడ్ చేసిన తర్వాత, 2జి, 3జి సేవలు కూడా కొనసాగుతాయి. వినియోగదారులు తమ సిమ్ రకాన్ని (2జి/3జి/4జి) 54040కి సిమ్ అనే సందేశాన్ని పంపించి తెలుసుకోవాలన్నారు. 2జి/3జి సిమ్ ఉపయోగిస్తున్న వినియోగదారులు, కేవైసీ పూర్తి చేయాలని సందేశం వచ్చిన వినియోగదారులు ఎటువంటి అంతరాయం లేకుండా 4జి సేవలను ఆస్వాదించడానికి తమ దగ్గరలోని బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్/ ఫ్రాంచైజీ/ రీటైలర్లు/ ఏజెంట్లను సంప్రదించాలన్నారు. బీఎస్ఎన్ఎల్‌పై సేవలను పూర్తి ఉచితంగా అందిస్తుందన్నారు.

## 10, 11 తేదీల్లో జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లాలో ఈ నెల 10, 11 తేదీల్లో జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎన్ఎస్‌వి ప్రసాద్ (హారికా ప్రసాద్) తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 10,11 తేదీల్లో శాంతినగర్ కాలనీలోని స్విమ్మింగ్ పూల్‌లో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు నిర్ణయించారని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 7లోగా శాంతి నగర్ సిమ్మింగ్‌పూల్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే వేసవిలో ఈత శిక్షణకు వచ్చిన క్రీడాకారులకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికేట్స్‌తో పాటు మెడల్స్ అందజేస్తామని జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై.సూర్యారావు, జోగినాయుడు, జిల్లా సెక్రటరీ ఝాన్సీ ఈ సందర్భంగా తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200గా నిర్ణయించామని చెప్పారు. ఇతర వివరాలకు 70931 82359 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచే సీనియర్ సిమ్మర్స్‌ని ఆంధ్రప్రదేశ్ అమెచ్యుర్ ఆక్వాటిక్ అసోసియేషన్ పోటీలకు పంపుతామన్నారు. అలాగే ఈ నెల 25న పల్నాడ్‌లోని నర్సారావుపేటలో నిర్వహించే పదో సీనియర్ జిల్లా చాంపియన్‌షిప్ ఎంపిక పోటీలకు, ఫస్ట్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాటర్ పోలో ఎంపిక పోటీలకు సైతం పంపించనున్నట్టు చెప్పారు.

## కొవ్వాడ అణుపార్కు రద్దు చేయాలి

(సత్యంన్యూస్, రణస్థలం)

కొవ్వాడ అణుపార్కు రద్దు చేయాలని, ప్రహరీగోడ నిర్మాణం ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, నాయకులు సిహెచ్ అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. ఈమేరకు కొవ్వాడ అణువిద్యుత్తు ప్రభావిత గ్రామాలు కొవ్వాడ, కోటపాలెం, అల్లివలస, పాతర్లపల్లిలో పర్యటించి ప్రచారం చేశారు. గుజరాత్ రాష్ట్రం మితివిర్దిలో పెట్టాల్సిన అణువిద్యుత్ కేంద్రాన్ని అక్కడ ప్రజలు వ్యతిరేకిస్తే బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో కొవ్వాడకు తరలించారని విమర్శించారు. రాష్ట్ర శాసనసభలో కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కొవ్వాడలో అణుపార్క్‌ను పెట్టడమంటే ఉత్తరాంధ్రలో అణుబాంబు పెట్టడమేనని అన్నారు. కొవ్వాడ భూకంపాల జోన్లో ఉందని, ఇక్కడ అణుపార్కు పెట్టడం అత్యంత ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో వెలమల రమణ, గొర్లె తిరుపతి నాయుడు, అల్లింపల్లి రాము, సుంకర పాపారావు, చౌదరి నారాయణరావు, అల్లిపల్లి లక్ష్మణరావు, ఎల్.రామప్పుడు, ఎం.రమణ, జె.గంగరాజులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో కరుణశ్రీ సాహితీ సభ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



ప్రముఖ కవి, తిరుమల తిరుపతి దేవస్థానంవారి పోతన భాగవతం ప్రాజెక్టు పూర్వ ప్రధాన సంపాదకుడు కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి జయంతి ఉత్సవ సభ శ్రీకాకుళంలో జరగనుంది. ఈ కార్య క్రమాన్ని తెలుగు రచయితల వేదిక ఈ నెల 4న ఉదయం పది గంటల నుంచి శాంతిని కేతన్ కళాశా లలో నిర్వహిస్తోంది. 95వ నెల వారీ ఉపన్యాస కర్తగా జంధ్యాల శరత్‌బాబు వ్యవహరిస్తారు. అనంతరం సభ్యుల స్వీయరచనల పఠనం ఉంటుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు.

## భారీ అక్రమ మద్యం స్వాధీనం



(సత్యంన్యూస్, పలాస)

జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఎస్ఈబీ పలాస స్టేషన్ పోలీసులు సంయుక్తంగా పలాసలో రైల్వేస్టేషన్ దగ్గరలోని మూడు రోడ్ల కూడలిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ట్రైన్లో మద్యం అక్రమ రవాణా చేసే వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు రూ.33,580 విలువ చేసే 604 విస్కీ టెట్రా పాకెట్స్ (67.32 లీటర్లు) స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. వీరు ఈ మద్యాన్ని కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సిటీ గొల్లారెడ్డి ఏరియా నుంచి మందసకు రవాణా చేస్తున్నారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

**నాటుసారా స్థావరాలపై దాడులు**

అలాగే సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు, ఇంటెలిజెన్స్ పోలీసులు కలిసి మందస మండలంలోని డొల్కై గ్రామ కొండ ప్రాంతంలో సారా తయారీ స్థావరాలపై దాడులు చేశారు. దాడుల్లో నాటుసారా తయారీకి ఉపయోగించే 1500 లీటర్ల బెల్లపు ఊటను నిర్వీర్యం చేశారు.



# 'విశ్వ'దోపిడీకి మళ్లీ గేట్లు ఎత్తేశారు!

(మొదటిపేజీ తరువాయి)

చక్రవర్తి అనే వ్యక్తి అంటకాగడంతో అటు మైన్స్ నిర్వహిస్తున్న యజమానులకు, ఇటు ట్రాక్టర్ డ్రైవర్లకు ఎటువంటి ఊరటా లభించలేదు. పలాస నియోజకవర్గంలో విశ్వసముద్ర బాధితులు అప్పటి మంత్రి అప్పలరాజు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి కొంత రచ్చచేసినా ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండటం వల్ల ఫలితం లేకుండాపోయింది. దీంతో పెద్ద ఎత్తున బాధితులు జిల్లాలో ఏకమయ్యారు. వీరంతా అప్పటి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లగా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వసముద్ర నుంచి విముక్తి కల్పిస్తానని మాటిచ్చి, ఆ మేరకు సంస్థ కార్యకలాపాలను స్తంభింపజేశారు. అయితే ఇది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. మూడు రోజుల క్రితం గనులశాఖపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీనరేజ్ వసూలుకు మళ్లీ విశ్వసముద్రకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కారణం.. గత ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం మేరకు వచ్చే ఏడాది మార్చి వరకు వీరికి గడువు ఉండటమే. దీనికి తోడు సంక్షేమ పథకాల అమలుకు వీరు కడుతున్న సీనరేజ్ సొమ్ము కూడా అవసరం కావడంతో విశ్వసముద్ర కార్యకలాపాలు కొనసాగించమని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్నే స్థానికంగా విశ్వసముద్ర బయటపెట్టినట్లు తెలిసింది. టెక్కలి, పలాసతో పాటు ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో కూడా మైనింగ్ వ్యాపారం ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యాపారులందరూ విశ్వసముద్ర బాధితులే. చివరకు రైతు తన సొంత పొలంలో మట్టి తవ్వి ఇంటి వద్ద వేసుకున్నా రోడ్డెక్కిన ట్రాక్టర్‌కు సీనరేజ్ వసూలుచేసింది విశ్వసముద్ర. గత ప్రభుత్వంలో ఒకవైపు ఇసుక అందుబాటులో లేక, మరోవైపు విశ్వసముద్ర సీనరేజ్ పెంచేయడం వల్ల జిల్లాలో ఉన్న వేలాది మంది ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి లేకుండాపోయింది. అలాగే పర్యావరణ అనుమతులు తీసుకుని, మైన్స్ శాఖకు ఫీజులు చెల్లించి హెక్టార్ల లెక్కన కొండలను లీజుకు తీసుకున్న క్రషర్ యజమానులు విశ్వసముద్ర విధించిన సీనరేజీ ఛార్జీ చెల్లించలేక చేతులెత్తేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం తరఫున నిర్మాణ పనులు లేకపోవడం, మెటల్ రేటు పెరిగిపోవడం వల్ల ప్రైవేటు భవనాల నిర్మాణాలు తగ్గిపోవడంతో ట్రాక్టర్లకు పని లేకుండాపోయింది. వీరంతా మొరపెట్టుకోవడం వల్లే కార్యకలాపాలు నిలిపివేయాలని గెలిచిన వెంటనే విశ్వసముద్రకు అచ్చెన్నాయుడు హుకుం జారీ చేశారు. అయితే అగ్రిమెంట్ ప్రకారం తమకు ఇంకా సమయం ఉన్నందున కార్యకలాపాలు కొనసాగించేందుకు అనుమతులు ఇవ్వాలన్న అభ్యర్థన మేరకు ప్రభుత్వం వీరికి అవకాశం ఇచ్చింది. కనీసం ఈసారైనా మట్టి, ఇసుక వంటివాటి మీద సీనరేజ్ వసూలు చేయకుండా గ్రానైట్, మెటల్ మీద ధరలను పునఃసమీక్షిస్తే బాగుంటుందని జిల్లా వ్యాపారస్తులు కోరుతున్నారు.

### గడువు పేరుతో మళ్లీ కొనసాగింపు

విశ్వసముద్ర 2023 మార్చిలో అప్పటి ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వచ్చే ఏడాది మార్చి వరకు ఆ సంస్థకు గడువు ఉంది. రాష్ట్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం కావడంతో పాటు ఒప్పంద గడువు ఇంకా ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో విశ్వసముద్ర టోల్‌గేట్‌కు అవకాశం ఇవ్వాల్సిన దుస్థితి. గత మే నెల వరకు నెలకు రూ.13 కోట్లు చొప్పున ఏడాదికి రూ.156 కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకొని 2023 ఏప్రిల్ ఒకటి నుంచి జిల్లాలో విశ్వసముద్ర కార్యకలాపాలు నిర్వహిస్తూ వచ్చింది. అంతకు ముందు వరకు గ్రానైట్, రోడ్డు మెటల్, గ్రావెల్ తవ్వకాలకు ఆన్‌లైన్‌లో పర్మిట్ల విధానం అమల్లో ఉండేది. దీనివల్ల వీటిని నిర్వహిస్తున్న యాజమాన్యాలు సీనరేజీ చెల్లించకుండానే మినరల్స్‌ను అక్రమంగా తరలించుకుపోతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం లేదని ప్రభుత్వం గుర్తించింది. గనుల శాఖ అధికారులు క్వారీల యజమానులతో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని గ్రహించి మినరల్స్‌ను తవ్వి తరలించాలంటే కచ్చితంగా రాయల్టీ చెల్లించేలా కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. గ్రానైట్, రోడ్డు మెటల్, గ్రావెల్, మరో 28 రకాల మైనింగ్ మినరల్స్ తవ్వకాల ద్వారా ఆదాయ వనరులు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండడంతో జిల్లాలో గ్రానైట్, రోడ్డుమెటల్, గ్రావెల్ క్వారీలను గుర్తించి ప్రభుత్వం లీజుకు ఇచ్చిన క్వారీల్లో ఏడాదిలో వెలికితీసే వనరులు లెక్కించారు. అందుకు అనుగుణంగా విశ్వసముద్రతో నెలకు రూ.13 కోట్లు మైనింగ్ సీనరేజీ చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా రాయల్టీని ముందుగా ప్రభుత్వానికి జమ చేసి ఆ తర్వాత వసూలు చేసుకోవాలనేది ఒప్పందం సారాంశం.

### అడ్డగోలుగా వసూళ్లు

ఒప్పందం మేరకు రంగంలోకి దిగిన విశ్వసముద్ర ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 35 చోట్ల టోల్‌బూత్‌లు ఏర్పాటుచేసి వసూళ్లు ప్రారంభించింది. ట్రాక్టర్లు, లారీల్లో గ్రావెల్, రోడ్డుమెటల్ తరలించిన ప్రతిసారీ మైనింగ్ సీనరేజీ వసూలు చేయడం ప్రారంభించింది. ఇంటి అవసరాల కోసం ఇసుక, మట్టి, మెటల్స్‌ను తరలించినా రోడ్డుపై నిలిపి బిల్లు చేతిలో పెట్టి డబ్బులు వసూలు చేయసాగారు. దీనిపై క్వారీలు, ట్రాక్టర్ల యజమానులు ఆందోళన చేసినా విశ్వసముద్ర అడ్డగోలు దోపిడీ కొనసాగింది. ప్రభుత్వం వీరికి సర్వహక్కులు ఇవ్వడంతో గ్రామీణ ప్రాంత రోడ్లపై టోల్‌గేట్‌లు ఏర్పాటుచేసి సిబ్బంది ద్వారా వసూళ్లు సాగించారు. క్వారీల ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన టోల్‌గేట్‌లో విశ్వసముద్ర సిబ్బంది ఇచ్చిన రశీదులను మార్గమధ్యంలో తనిఖీ బృందాలకు వాహనదారులు కచ్చితంగా చూపించాల్సిన పరిస్థితి. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు, రోడ్డు మెటల్ తరలించిన వారి నుంచి అపరాధ రుసుం వసూలు చేసేవారు. కొన్నిచోట్ల విశ్వసముద్ర సిబ్బంది దాడులకు దిగిన సందర్భాలు ఉన్నాయి.

### రాయల్టీ భారంతో యూనిట్ల మూత

సీనరేజీ వసూళ్ల బాధ్యతను విశ్వసముద్రకు అప్పగించిన తర్వాత జిల్లాలో నల్లరాయి, గ్రానైట్, మట్టి, కంకర క్వారీల నుంచి ఒక యూనిట్‌కు రూ.వెయ్యి నుంచి రూ.1200 వసూలు చేసేవారు. అంతకు ముందు ప్రభుత్వానికి ఒక యూనిట్‌కు (మూడు క్యూబిక్ మీటర్లు) రూ.633 ఆన్‌లైన్‌లో చెల్లించేవారు. దీంతో ఒక్కసారిగా ఒక యూనిట్ మెటల్ ధర రూ.1,500 పెరిగింది. క్యూబిక్ మీటరుకు రూ.212 రాయల్టీ చెల్లించాలని విశ్వసముద్రతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విశ్వసముద్ర మాత్రం ఒక్కో ప్రాంతంలో ఒక్కోమాదిరిగా వసూళ్లు చేయడంతో ట్రాక్టర్లు, క్రషర్ల యజమానులు వినియోగదారులపై ఆ భారం మోపడంతో మెటల్‌కు డిమాండ్ తగ్గింది. ఆ తర్వాత కొన్ని రోజులకు రాయల్టీ, సీనరేజీ ఛార్జీలు పెంచడంతో జిల్లాలో అనేక చోట్ల స్టోన్‌క్రషర్లు మూతపడ్డాయి. క్వారీలు, క్రషర్ల యజమానులు సీన్‌రేజీ ఛార్జీలు, లీజు మొత్తాలు చెల్లించలేక చేతులెత్తేశారు. దాంతో కార్మికులు ఉపాధి కోల్పోయారు. అధికారంలో ఉన్నప్పుడు వైకాపా ప్రజాప్రతినిధులు విశ్వసముద్ర వ్యవహారంపై ప్రశ్నించినా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. ప్రభుత్వానికి బకాయిలు చెల్లించిన తర్వాత విశ్వసముద్ర తన కార్యకలాపాలు ప్రారంభించుకోవచ్చని చంద్రబాబు సమీక్షలో చెప్పుకొచ్చారట. అయితే విశ్వసముద్ర పెద్దలు జూన్ నాలుగో తేదీ వరకు ఎటువంటి బకాయిలు లేవని, బకాయిగా చూపిస్తున్న మొత్తం తాము చెల్లించాల్సింది కాదని, గత ప్రభుత్వంలో పనులకు సరఫరా చేసిన మెటీరియల్‌కు సంబంధించిన సీనరేజీ మాత్రమేనని, ప్రభుత్వం దానికి సొమ్ము చెల్లించనందున తమ బకాయి కింద జమ కాగా, తాము ఏమాత్రం బాకీ ఉండమని వివరించినట్లు భోగట్టా. ఈ పద్దులు శనివారం, ఆదివారం నాటికి తేలిపోగా, సోమవారం నుంచి వీరు మళ్లీ రంగప్రవేశం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ పెండింగ్ ఉండటం వాస్తవమే. అయితే మూలపేట పోర్టుకు తరలించిన లెక్కాపత్రం లేని రాయికి కూడా విశ్వసముద్ర లెక్కలు చెబితే బాగుంటుంది.

# ఆ త్రయం.. మూడుపదుల స్నేహమంత్రం!

(మొదటిపేజీ తరువాయి)

ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురి కావడంతో మృతి చెందారు. ఆ కారులో ఎర్రన్నాయుడితోపాటు అప్పలనాయుడు కూడా ఉన్నాడని తెలుసుకున్న మిత్రుడు సుభానీ ఆ ప్రమాద వార్తను తట్టుకోలేక టెన్షన్‌కు గురికావడంతో గుండెపోటు వచ్చింది. ఫలితంగా ఆయనకు ఓపెన్ హార్ట్ సర్జరీ కూడా చేయాల్సి వచ్చింది. వారి స్నేహబంధం ఎంత గట్టిదో ఈ సంఘటనతోనే స్పష్టమవుతుంది. రణస్థలంలోనే ముస్లిం సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసిన సుభాన్ మసీదు నిర్మాణం కూడా చేపట్టారు. దానికి తన ప్రియ మిత్రుడు అప్పలనాయుడుతోనే శంకుస్థాపన చేయించడం విశేషం.

### కలిసే సహాయ కార్యక్రమాలు

మూడు మతాలకు చెందిన పండుగలు, ఇతర కార్యక్రమాల్లోనూ మిత్ర త్రయం కలిసే పాల్గొనేవారు, జరుపుకొంటారు. క్రిస్మస్ డే, గుడ్ ఫ్రైడే తదితర పర్వదినాల్లో చర్చిల్లో జరిగే ప్రార్థనల్లో ముగ్గురూ కచ్చితంగా కలిసి పాల్గొంటుంటారు. అలాగే హిందూ, ముస్లిం పండుగలనూ అదేవిధంగా జరుపుకొంటారు. అయోధ్య రామమందిరం నిర్మాణానికి గత ఏడాది ఈ ముగ్గురూ విరాళం పంపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉమ్మడిగా పలు వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు జరుపు తున్నారు. తద్వారా స్నేహితులు కలిస్తే ఒక వ్యవస్థనే రూపొందించి సమా జానికి మేలు చేయవచ్చని నిరూపిస్తున్నారు. సృష్టిలో అతి మధురమైనది.. మరచిపోలేనిది.. మంచి చేయగలిగేది ఒక్క స్నేహమేనని చాటి చెబుతున్నారు.

# బుడగట్లపాలెం పనులు వేగవంతం



(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం బుడగట్లపాలెంలో రెవిన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా సర్వే జరిపి హార్బర్ పనులకు అడ్డంకి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హార్బర్ పనులను పునఃప్రారంభించి 15 రోజులకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగయ్య, మత్స్యశాఖ ఏడీ పీవీ శ్రీనివాసరావు, ఎచ్చెర్ల, రణస్థలం తహసీల్దార్లు, ఏపీ మారీటైం బోర్డు అసిస్టెంట్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత, మనోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. న్యూకాలనీలోని సత్యసాయి మందిరంలో శనివారం నిర్వహించిన రుషి మహోత్సవ యాగంలో ఎమ్మెల్యే శంకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తనకున్న ఆధ్మాత్మిక అనుభవాల్ని భక్తులతో పంచుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. భక్తి భావంతో మెలిగేవారు సమాజం పట్ల ఎంతో బాధ్యతగా ఉంటారని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకుంటారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజలు తీవ్ర ఒత్తిడికి లోనై దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని, ప్రతీరోజూ భగవంతుడ్ని పూజించినట్లయితే మానసిక రుగ్మతలు నయమవుతాయని తెలిపారు. రవిశంకర్ గురూజీ పరిచయం తనను పూర్తిగా మార్చివేసిందని, గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దిందన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్మాత్మిక భావనలు అలవర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సత్యసాయి మందిరంలో నిర్వహిస్తున్న నిత్య అన్నపూర్ణ సేవని సందర్శించి కొనియాడారు. కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# తహసీల్దారుగా రాంబాబుకు అదనపు బాధ్యతలు

(సత్యంన్యూస్, ఆమదాలవలస)



మండల తహసీల్దారుగా ఉప తహసీల్దారు టి.రాంబాబు శనివారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల 39 మంది తహసీల్దార్లకు జిల్లాలో పోస్టింగ్‌లు ఇచ్చినా ఆమదాలవలస మండలానికి ఎవరినీ కేటాయించలేదు. స్థానిక ఎమ్మెల్యే ఎవరి పేరునూ సిఫార్సు చేయలేదు. దీంతో సంతబొమ్మాళి, నందిగాం మండలాల తహసీల్దారు ఖాళీలను భర్తీ చేయలేదు. జిల్లాలో రెగ్యులర్ తహసీల్దార్లు లేకపోవడంతో ఉపతహసీల్దార్లకు అదనపు బాధ్యతలు అప్పగించాలని కలెక్టరేట్ అధికారులు సిద్ధమవుతున్నారు. బాధ్యతలు చేపట్టిన రాంబాబుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సైగా సింహాచలం



(సత్యంన్యూస్, ఆమదాలవలస)

స్థానిక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్-2గా సింహాచలం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# 5న నిరసన జయప్రదం చేయండి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఈ నెల 5న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని సిటు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి పిలుపునిచ్చారు. జిల్లా సిటు కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపకుంటే పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో సిటు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, నగర్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావులు పాల్గొన్నారు.



# కాల్వలు, రోడ్ల సమస్యపై పరిశీలన



(సత్యంన్యూస్, శ్రీకాకుళం రూరల్)

శ్రీకాకుళం రూరల్ మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జి అల్లు నరసయ్య ఆధ్వర్యంలో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు చాపురం విలీనం గ్రామ పంచాయతీలో మురికి కాలువలు, మంచినీటి సమస్యలు, సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మట్ట ఆనంద్, బూత్ ఇన్‌ఛార్జిలు డొంక శోభనబాబు, తంగి గోవిందరావు, వై.చెల్లయ్య, మరడాన సురేష్, కార్యకర్తలు ఎ.ఉమా, పల్లి శేఖర్, సతివాడ లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, ఎ.ఢిల్లీ, శ్రీరాములు, అల్లు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొల్ల నాగేంద్ర యాదవ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా హయాతినగరంలోని పెసలవీధి అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల ఆవశ్యకతపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తుందన్నారు. అదే విధంగా తల్లిపాలు పుట్టిన బిడ్డకు వెంటనే అందించడం వల్ల ఆ బిడ్డకు ఎన్నో పోషకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎలమంచిలి కృష్ణ, జనసేన నాయకులు కొంద్రు వరప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ శ్రీదేవి, జి.రాజేశ్వరి, హెల్పర్లు చిన్నమ్మడు, చంద్రమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# తుది దశకు 'ఆకలి' షూటింగ్

(సత్యంన్యూస్, ఆమదాలవలస)



అర్చకుల దుర్భర జీవితాల నేపథ్యంలో వెండితెరకు ఎక్కిస్తున్న ఆకలి చలనచిత్రం షూటింగ్ తుదిదశకు చేరుకుందని డైరెక్టర్ గూన అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం చిత్రంలో ఒక స్టిల్‌ని విడుదల చేశారు. శ్రీరాముడు అంటే మీకే కాదు, మాకు కూడా పూజ్యనీయమైన వ్యక్తే, ఇక్కడ మతం ముఖ్యం కాదు మానవత ముఖ్యం అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌తో ఆకలి మూవీ సెట్‌లోకి ప్రవేశించారు మటన్ మస్తాన్ పాత్రధారి, చిత్ర దర్శక నిర్మాత గూన అప్పారావు. ఆమదాలవలస పరిసరాలలో ఆకలి మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికి అర్చకుల జీవితాలు దుర్భరంగా మారుతున్న వైనాన్ని హృద్యంగా చిత్రీకరించడం పట్ల అర్చకులు చిత్ర యూనిట్‌ను అభినందించారు. చిత్రీకరణ పూర్తి చేసి, త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ పనులకు వెళ్లనున్నట్లు దర్శక నిర్మాత గూన అప్పారావు తెలిపారు.

# ప్రతి రెండు నెలలకు ప్రగతి నివేదిక



(సత్యంన్యూస్, పలాస)

ప్రతి రెండు నెలలకోసారి ప్రగతి నివేదికను ప్రకటిస్తామని, 'మన పలాస-మన అభివృద్ధి' అనే నినాదంతో ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. ఆమె కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో గడచిన 50 రోజులకు సంబంధించిన ప్రగతి నివేదికను విడుదల చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా పింఛను సొమ్మును పెంపుదల చేశామని తెలిపారు. 2024 జూన్ నుంచి మళ్లీ నూతన శకం ప్రారంభమైందని, ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల భయాలను చంద్రబాబు పోగొట్టారన్నారు. ఎంతోమంది పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నిలిపేసి ఎంతోమందికి అన్యాయం చేశారని, కానీ కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని, పలాస నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 15న అన్నా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పలాసలో 70 శాతం వ్యవసాయాధారంగా జీవించే కుటుంబాలే ఉన్నాయని, తాను పలాస ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇరవై రోజుల్లోనే వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్, వంశధార అధికారుల సాయంతో వంశధార ఎడమ కాలువలో స్వల్ప మరమ్మతులు చేయించి వజ్రపుకొత్తూరు శివారు ప్రాంతాలకు కూడా సాగునీరందించినట్లు గుర్తుచేశారు. పలాస నియోజకవర్గ కేంద్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహకారంతో కేంద్రీయ విద్యాలయం మంజూరైందని, ఇటీవల అధికారులు స్థలపరిశీలన ప్రక్రియ కూడా పూర్తిచేశారని చెప్పారు. జన్‌మన్ పథకంలో భాగంగా మందస మండలంలోని గిరిజన ప్రాంతంలో వసతిగృహంతో కూడిన విద్యాలయానికి రూ.3.5 కోట్ల నిధులు మంజూరైనట్టు స్పష్టం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణ సహకారంతో మున్సిపాల్టీకి రూ.35 కోట్లు సాధించుకున్నట్లు తెలిపారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ నాయకుడు లొడగల కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, గాలి కృష్ణ, మల్లిపెద్ది నరేంద్రబాబు (చిన్ని), కుత్తుం లక్ష్మణ, కిక్కర ఢిల్లీరావు, చంద్రశేఖర్ త్యాడిలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకున్న

# శాంతినగర్ కాలనీవాసులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

శాంతినగర్ కాలనీ వద్ద నాగావళి నది నుంచి పెద్ద ఎత్తున జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను కాలనీవాసులు అడ్డుకున్నారు. ఈ తవ్వకాలతో నిర్మాణంలో ఉన్న సబ్ సర్ఫేస్ డైక్‌కు, డే అండ్ నైట్ బ్రిడ్జికి ప్రమాదం వాటిల్లే అవకాశం, నగరానికి వరద ముప్పు ప్రమాదం ఉందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కమిషనర్ నదిలోకి ఇసుక బళ్లు వెళ్లకుండా జేసీబీతో ట్రెంచ్ తవ్వించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు కాలనీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. పనులను పర్యవేక్షించిన వారిలో వెంకటేశ్వరరావుతో పాటు కాలనీ సెక్రటరీ పాలవలస రాజుశేఖరం, రాజు, నరవ సతీష్, పాల్ ఉన్నారు.




Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.